క్లుప్తంగా

ఆన్‌లైన్ చార్జీలు తగ్గించాలి

చెన్నారావుపేట : నిరుద్యోగుల సమస్యలు గుర్తించి ఆన్‌లైన్ చార్జీలు తగ్గించాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేసింది.. కానీ ఆన్‌లైన్ ఫీజులతో నిరుద్యోగులకు ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అలాగే నిరుద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

సర్వే పూర్తి

పర్వతగిరి : వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు మండలంలోని గుగులోత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో 100ఓట్ల సర్వే పూర్తి చేసినట్లు గ్రామ ఇన్‌చార్జ్ గూడ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్వే పూర్తి చేసిన పత్రాలను సోమవారం గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు రవి, ఉపసర్పంచ్ అన్నమయ్య, యూత్ నాయకులు ఇన్‌చార్జ్ గూడ నరేందర్‌కు అందజేశారు.

బెంచీల అందజేత


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ రత్నమాల

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్సంపేట మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రత్నమాల అన్నారు. నర్సంపేట మండలంలోని రాజపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఆర్ఐ టీం రూ. 30వేల విలువ చేసే 10 బెంచీలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామల భాగ్యమ్మ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి

వర్ధన్నపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారకరామారావు విగ్రహానికి సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో నియోజకవర్గ అధ్యక్షురాలు చాడా మరియా సురేఖ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనపర్తి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



దుగ్గొండి : మండలంలోని మల్లిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రెండో వార్డు సభ్యుడు కట్టయ్య, చౌహాని నర్సింగరావు సోమవారం బీజేపీ నియోజకవర్గ నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలడుగుల జీవన్‌కుమార్, పోశాల సంతోష్ పాల్గొన్నారు.

భూమి పూజ

పర్వతగిరి : మండలంలోని అనంతారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి సోమవారం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ తాటి దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్‌లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీటీసీ సూర రమేష్, రతన్‌బాబు, దేవేందర్, వల్లందాస్ వెంకన్న, మధుకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సన్నాహక సమావేశం

రాయపర్తి : మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 11గంటలకు కంటి వెలుగు కార్యక్రమంపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిషన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 18నుంచి గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీకార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఖానాపురం : 'కంటి వెలుగు' కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుమణవాణి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 18నుంచి కంటి వెలుగు కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రారంభం కానుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైద్యాధికారులు, ఏపీఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని తెలిపారు.

ఇరుముడి ధారణ

సంగెం : మండల కేంద్రంలోని సంఘమేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్పస్వాములు ఘనంగా ఇరుముడి ధారణ నిర్వహించారు. సోమవారం అయ్యప్ప మాలధారణ మండల దీక్షను పూర్తి చేసుకున్న స్వాములకు గురుస్వామి గుంట గోవిందరాజు ఆధ్వర్యంలో ఇరుముడి ధారణ చేశారు. అనంతరం స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

ప్రయాణం.. నరకప్రాయం

- గుంతలమయంగా కొత్తగూడ–నర్సంపేట రోడ్డు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


గుంతలమయంగా ఉన్న కొత్తగూడ–నర్సంపేట రోడ్డు

ఖానాపురం : వందలాది మంది ప్రయాణికులు వాహనాల రాకపోకలు సాగిస్తుంటారు.. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి.. కిందపడిపోతే పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లి ప్రమాదం జరిగినా కనిపించలేని దుస్థితి.. అయినా పాలకులు పట్టించుకోవడంలేదు. నర్సంపేట పట్టణం నుంచి అశోక్‌నగర్, చిలుకమ్మనగర్ మీదుగా కొత్తగూడకు ప్రజలు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు.. ఈ రోడ్డంతా గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది.. వాహనదారులు ప్రయాణాలు సాగిస్తున్న క్రమంలో పలుమార్లు ప్రమాదాల బారిన సైతం పడిన సంఘటనలు ఉన్నాయి. ఆర్టీసీ బస్సులు వెళ్తున్న క్రమంలో గుంతల్లో నుంచి డ్రైవింగ్ ప్రమాదకరంగా తయారైంది. ఇంత జరుగుతున్నా కనీసం అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళ ప్రయాణం సాగిస్తే గుంతలు కనిపించక కిందపడిపోతే ఆ సమయాల్లో ఎవరూ పట్టించుకోలేని పరిస్థితులు దాపురిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్డుపై నూతన రోడ్డు లేదా గుంతలను పూడ్చివేసి ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వీధి దీపాలా.. గుడ్డి దీపాలా..

మండల సభలో సర్పంచ్‌ల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

దుగ్గొండి : గ్రామాలలో విద్యుత్ దీపాల వ్యవస్థను ఏజెన్సీలకు అప్పగిస్తే తాము ఎందుకు సర్పంచ్‌లుగా ఉండాలని మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు మండల సభలో ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీవారు బిగించిన దీపాలు చాలా తక్కువ వెలుతురు వస్తున్నాయని అవి గుడ్డి దీపాలను తలపిస్తున్నాయని వారు ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాట్ల కోమల అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం సర్పంచ్ ఇంగోలి రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. గత సభలో గ్రామీణ విద్యుత్ దీపాల వ్యవస్థను ఏజెన్సీలకు అప్పగించొద్దని ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని ఎందుకు బుట్టదాఖలు చేశారని ఎంపీఓ శ్రీధర్‌గౌడ్‌ను ప్రశ్నించారు. దీంతో ఎంపీఓ ప్రభుత్వ నిర్ణయమని తాము ఏమీ చేయలేమని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన సర్పంచ్ తమాషా చేస్తున్నావా! అని గద్దించారు. తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామాలలో అనేక మంది అర్హులు పింఛన్‌లు రాకుండా ఉన్నారని మండల పరిషత్‌లో సరిగ్గా ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల వారు నష్టపోయారని నిలదీశారు. అర్హులందరికి పింఛన్‌లు అందించే విధంగా కృషి చేస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గిర్నిబావి, తిమ్మంపేట గ్రామాలలో ప్లాట్లు విక్రయించి గుంట చొప్పున రిజిస్ట్రేషన్‌లు చేయిస్తున్నారని వారికి ఎందుకు సహకరిస్తున్నారో చెప్పాలని తహసీల్దార్‌ను నిలదీశారు. మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం గురించి తనకు సమాచారం ఇవ్వలేదని, పీఆర్ ఏఈ ద్వారా విషయం తెలుసుకుని వచ్చానని చెబుతూ సభనుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, తహసీల్దార్ సంపత్‌కుమార్, డీఈలు మంగానియా, ప్రదీప్, ఏఓ దయాకర్, ఎంఈఓ సత్యనారాయణ, ఏఈలు వెంకటేశ్వర్లు, మౌనిక, సతీష్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మన్‌లు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన రాంనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట నెక్కొండ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, ప్రధాన కార్యదర్శి మధు, ఎంపీటీసీ పూల్‌సింగ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన జంగిలి పెద్దరాజు ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని సౌత్ ఇండియన్ టూర్ చిట్టి సభ్యులు, తోటి మిత్రులు సోమవారం పరామర్శించి రూ.20,000 వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదారపు భాస్కర్, సొసైటీ డైరెక్టర్‌లు మల్లం సాగర్, నాంపెల్లి శ్రీనివాస్, సప్పిడి శ్యామ్, బూరుగు సుధాకర్, వేముల రవికుమార్, శ్రీనివాస్, అశోక్, కుమారస్వామి, సతీష్, రమేష్, తదితరులు ఉన్నారు.

సన్మానం

దుగ్గొండి : మండలంలోని మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు అప్పాల నిర్మల సావిత్రిబాయి పూలే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఇటీవల అవార్డును అందుకున్నారు. ఈ మేరకు ఆమెను సోమవారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం రామ్మూర్తి, విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఏసిక నిరోష, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభకనబర్చిన విద్యార్థులకు..

సంగెం : మండలంలోని మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. మండలస్థాయిలో మొండ్రాయిలో జరిగిన స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని జి. నయనశ్రీ ప్రథమస్థానం పొంది జిల్లాస్థాయికి ఎంపికైంది. జిల్లా అటల్ రోబోటిక్ పోటీల్లో తృతీయ బహుమతి పొందిన వర్షిన్, అభినవ్‌లను సోమవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండి. ముజుబూర్ రహమాన్, ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు.

పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలి


ఖానాపురం: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ బాధ్యులు

ఖానాపురం : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డీఏను వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేటలో డీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను సోమవారం ఆవిష్కరించారు. బాధ్యులు సబియా మదహత్, మండల అధ్యక్షుడు కొర్ర రమేష్, మాలోత్ జగన్, సభ్యులు శ్రీనివాస్, డేనియల్‌పాల్, వాగ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, పాషా, శ్రీధర్, భద్రు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో సోమవారం డీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను మండల నోడల్ ఆఫీసర్ జి.లింగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహంకాళి రామస్వామి, మిట్టపల్లి నాగేశ్వర్‌రావు, కందగట్ల రమేష్, జలీల్, చంద్రమౌళి, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

పర్వతగిరి : మండలకేంద్రంలోని పెద్దచెరువు రిజర్వాయర్‌లో రేగడిమట్టిని కొంత మంది దళారులు అక్రమంగా తరలిస్తున్నారని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు కట్ల వీరభద్రయ్య, బీఆర్ఎస్ మండల నాయకుడు ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అధికారుల అవినీతిపై కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి అలాగే ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీతండాకు చెందిన భూక్యా మోహన్ కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.

ముగ్గుల పోటీలు

వర్ధన్నపేట : అరూరి గట్టుమల్లు ఫౌండేషన్(ఏజీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మహిళలు రంగవల్లులు, క్రీడల పోటీల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ నేతృత్వంలో సిబ్బంది ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. మహిళలు పలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ అరుణ, వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ అక్షరాల రూపంలో అందంగా రంగవల్లులు వేశారు. విజేతలైన వారికి త్వరలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చెన్నారావుపేట : షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని అక్కల్‌చెడ శివారు హర్యనాయక్ తండాలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే తండాకు చెందిన లావుడ్య దేవ్‌సింగ్ రోజువారిగా సోమవారం కూలీ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె నుంచి మంటలు రావడంతో సమీపంలో ఉన్న వారి కుమారుడు రాజు అరుస్తుండటంతో చుట్టపక్కల వారు వచ్చి అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించారు. వెంటనే ఫైర్ ఇంజిన్ ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అప్పటికే పూర్తిగా దగ్ధమైంది. కాగా ఇంట్లో ఉన్న 12 క్వింటాళ్ల పత్తి, 3 తులాల బంగారం, తులం వెండి, రూ. 80 వేల నగదు, విలువైన వస్తువులు, బియ్యం, దుస్తులు కాలి బూడిదయ్యాయని కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. పూరి గుడిసె కాలిపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోవాలని సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బానోత్ వీరన్న కోరారు.

చేతి పంపులు రిపేర్ చేయాలి

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరంలోని 15వ డివిజన్ మొగిలిచర్ల పాత గ్రామపంచాయతీ కార్యాలయం, మాల పోచమ్మ వద్ద చేతిపంపులు పనిచేయడంలేదు. వెంటనే రిపేరు చేసి సమస్యను తీర్చాలని కాంగ్రెస్ నాయకులు జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌ను కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో వారు వినతిపత్రం అందజేశారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, సురేందర్.బి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాంగ్రెస్ గ్రామ కమిటీ..



నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు శక్తి వంచన లేకుండా పాటుపడాలని ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. మండలంలోని అప్పల్‌రావుపేటలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం గ్రామ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా తిప్పని రమేష్, ఉపాధ్యక్షులుగా హరికృష్ణ, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా యాకయ్య, నరేష్, కోశాధికారిగా స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఊడ్గుల కాంత్రి, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, శ్రీసాథ్, ప్రధాన కార్యదర్శిగా రవి, కోశాధికారిగా సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఊడ్గుల యాకాంబ్రం, ఉపాధ్యక్షులుగా శంకర్, రవి, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా రాజును నియమించామన్నారు.

బీజేవైఎం అధ్యక్ష, కార్యదర్శుల..

రాయపర్తి : బీజేవైఎం మండల అధ్యక్ష, కార్యదర్శులను సోమవారం ఎన్నుకున్నట్లు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి తెలిపారు. అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన గోరంట్ల ప్రభాకర్, ప్రధానకార్యదర్శిగా మంచాల సుమన్‌యాదవ్‌ను నియమించారు.

అంబేడ్కర్ యువజన సంఘం..

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామ అంబేడ్కర్ యువజన నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోర్కటి రాజు, కార్యదర్శిగా గోర్కటి గణపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సారయ్య, రఘుపతి, హేమంత్, అనిల్, వంశీ పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసం



చెన్నారావుపేట : కేజ్‌వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో ట్రాక్టర్ యజమానులు కేజ్‌వీల్స్‌లతో ఇష్టారాజ్యంగా రోడ్లపై నుంచి పొలాలు దున్నడానికి వెళ్తున్నారు. రోడ్లపై గీతలు పడి వర్షాకాలంలో తారులేచి రోడ్లు గుంతలుగా మారి ప్రయాణం నరకప్రాయంగా మారుతున్నాయి. సంబంధిత ఆర్అండ్‌బీ, పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కేజ్‌వీల్స్‌లతో ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా వస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం తిమ్మరాయినిపహాడ్ చంద్రుతండాలో కేజ్‌వీల్స్‌తో ఓ యజమాని రోడ్డుపై నుంచి వెళ్తూ కనిపించాడు. వెంటనే కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌లను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఎస్సై తోట మహేందర్‌ను వివరణ కోరగా సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

నర్సంపేట ఏసీపీ సంపత్ రావు


సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఏసీపీ

నల్లబెల్లి : ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నర్సంపేట ఏసీపీ సంపత్ రావు అన్నారు. మండలంలోని లెంకాలపల్లి, నందిగామ గ్రామాల్లో ప్రజలు, గ్రామ పంచాయతీ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, చోరీలు, కిడ్నాప్‌లు వంటి వాటిని నియంత్రించేందుకు సీసీ కెమెరాలు దోహదపడుతాయన్నారు. నేరాల పరిశోధనలో సీసీ ఫుటేజీల పాత్ర ఎంతో కీలకమన్నారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు వీపీవో రవీందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో రూరల్ సీఐ సూర్యప్రసాద్, ఎస్సై నార్లాపురం రాజారాం, సర్పంచ్‌లు మేకల లక్ష్మి, నాగులగాని సలేంద్ర పాల్గొన్నారు.

'బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి'


సమావేశంలో మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి : రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెబుతూ ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా చిట్యాల తిరుపతిరెడ్డి, కార్య నిర్వహణ అధ్యక్షులుగా వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, ఉపాధ్యక్షులుగా పెంతల కొంరారెడ్డి, మాలోత్ మోహన్, ప్రధాన కార్యదర్శిగా చార్లా శివారెడ్డి, సహాయ కార్యదర్శులుగా జెట్టి రాంమూర్తి, మామిండ్ల కొమురయ్య, దుంపల ఇంద్రరెడ్డి, గాదే సుదర్శన్, బొట్ల మొగిలి, కొలిపాక పైడి, గోవింద్ రంజిత్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పొంగులేటి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, తోకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం'


సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

నర్సంపేట : ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం న్యాయం చేయాలని కోరుతూ శాంతియుతంగా ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన యువజన, విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నామని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇష్టానుసారంగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. అభ్యర్థులకు పరుగు పందెంలో క్వాలిఫై అయిన వారందరికి కూడా మార్కులు కలిపి మెయిన్స్ పరీక్షల్లో అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని, తక్షణమే ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమ్మెట వర్షన్ చారి, రవళి, రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటలు నమోదు చేసుకోవాలి

ఏడీఏ అవినాష్‌వర్మ


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

ఖానాపురం : నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తమ పంటల సాగు నమోదును తప్పకుండా చేసుకోవాలని నర్సంపేట ఏడీఏ అవినాష్‌వర్మ సూచించారు. ఈ మేరకు మండలంలోని దబ్బీర్‌పేట, కీర్య తండాల్లో సోమవారం పంటల నమోదు, క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల నమోదుకు అధికారులకు తప్పకుండా సహకరించాలన్నారు. పంటల నమోదుతో ప్రభుత్వ సహకారాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్నందున కత్తెర పురుగు ఆశించే పరిస్థితులు ఉన్నాయని, ముందస్తుగా నివారణ కోసం వేపనూనె 5 మి.లీ నీటికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా.ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. చలికి నారు ఎదుగదలకు రైతులు ప్రతీ రోజు తెల్లవారుజామున నారుమడిలో నీరు తీసివేసి కొత్తనీరు పెట్టాలన్నారు. గొట్టాలు, కాండం తొలిచే పురుగు ప్రధాన పొలంలో తీవ్రత తగ్గుటకు వారం రోజుల నాటు వేయడానికి ముందు ఒక ఎకరానికి సరిపడా నారుమడికి కిలో కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలన్నారు. ఆయన వెంట ఏఓ బోగ శ్రీనివాస్, ఏఈఓ నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ రెడ్డి జీవితం ఆదర్శనీయం


వాహనాలను ప్రారంభిస్తున్న రాగసుధ

నర్సంపేట : భీమిరెడ్డి నర్సింహారెడ్డి జీవితం ఆదర్శమని, ఆయన ఆశయ సాధనే నేటి కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కులో భీమిరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి వార్షికోత్స సభకు సోమవారం నర్సంపేట నుంచి కార్యకర్తలు తరలి వెళ్లగా వాహనాలను ఎర్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగసుధ మాట్లాడుతూ బీఎన్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలకొట్ల యాదగిరి, మోటం సురేష్, కుక్కల యాకయ్య, సదానందం, జన్ను జమున, అఖిల్, మహేష్, సదానందం, రాజు, మోహిత్, ఆశ్రిత, భారతి, వంశీ, ఈశ్వర్, బాబా, రతన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

చెన్నారావుపేట : క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని ఎస్సై తోట మహేందర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి హైస్కూల్‌లో టీఆర్ఎస్ యువ నాయకుడు కంది కృష్ణచైతన్య ఆర్థిక సహకారంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ పోటీలను నిర్వహించారు. క్రీడలను ప్రారంభించి ఎస్సై మాట్లాడారు. క్రీడాపోటీల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచివారు, ఓడిపోయిన వారితో స్నేహభావంగా ఉండాలని, ఐక్యంగా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.ఎండీ రఫీ, సుంకరి లావణ్య, రాంరెడ్డి, సత్యనారాయణ, సాధు నర్సింగరావు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.